# తండాల దశ మారింది..

- వీరారంపెద్దతండావాసుల ఏకగ్రీవ తీర్మానం
- బీఆర్ఎస్‌ను గుండెకు హత్తుకుంటున్న తెలంగాణ బిడ్డలు
- భారీ చేరికలతో ప్రతిపక్షాలు బేజారు
- హస్తానికి హాత్ ఇస్తున్న కాంగ్రెస్ కార్యకర్తలు
- మంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి



మంత్రి మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డి సమక్షంలో ఏకగ్రీవ తీర్మానం చేస్తున్న వీరారం పెద్దతండా వాసులు

కొడంగల్, అక్టోబర్ 29 : బీఆర్ఎస్ ప్రభుత్వం గత 10 సంవత్సరాల కాలంగా చేస్తున్న అభివృద్ధికి తెలంగాణ బిడ్డలు బీఆర్ఎస్‌ను గుండెకు హత్తుకుంటున్నారని, బీఆర్ఎస్ నాయకులను ఇంటి వ్యక్తులుగా ఆప్యాయత పంచుతున్నారని మంత్రి డా.పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డితో కలిసి మద్దూర్, గుండుమాల్, కోస్గి మండలాల్లో సుడిగాలి పర్యటన చేసి ముమ్మర ప్రచారం నిర్వహించారు. గుండుమాల్ మండలంలోని వీరారం పెద్ద తండావాసులు మంత్రి, ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్‌కే మా పూర్తి మద్దతు అంటూ ఏకగ్రీవ తీర్మానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ కొడంగల్ నియోజకవర్గం గత 4 సంవత్సరాల ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి హయాంలో పెద్దఎత్తున అభివృద్ధి సాధ్యపడిందన్నారు. గత 2018 ఎన్నికల్లో మంత్రిగా ఉన్నప్పుడు ప్రతి గ్రామాన్ని, తండాల్లో పర్యటించి పరిస్థితులు చూసి చాలా బాధపడినట్లు పేర్కొన్నారు. కొడంగల్ ఎంత స్థాయిలో వెనుకబడి ఉందో గుర్తించి సీఎం దృష్టికి తీసుకెళ్లి ఆ కాలంలోనే రూ.300 కోట్ల నిధుల మంజూరుతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఆనాడు ప్రారంభమైన అభివృద్ధి ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి గెలిచిన తరువాత మరింతగా వందల కోట్ల నిధులతో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెట్టినట్లు పేర్కొన్నారు. నేడు ఏ గ్రామ, తండాలను సందర్శించిన బీటీ రోడ్డు, సీసీ రోడ్లతో గ్రామ ప్రజలకు అన్నింటా సౌకర్యాలతో విరాజిల్లుతున్నట్లు పేర్కొన్నారు. నేడు ప్రజలు బీఆర్ఎస్‌కు మెండుగా ఆశీర్వదాలు అందిస్తున్నట్లు పేర్కొన్నారు.


బీఆర్ఎస్ పార్టీలోకి ప్రతిపక్ష పార్టీల నాయకులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి గులాబీ గూటికి చేరుతున్నారని, ఇదే స్థాయిలో గుండుమాల్ మండలంలోని వీరారం తండా వాసులు బీఆర్ఎస్‌కే మా పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు తీర్మానం చేయడం చాలా సంతోషం వేసిందన్నారు. ఇదే మాదిరిగా మరింత స్థాయిలో గ్రామాలు కదిలోస్తే.. మోసాలకు పాల్పడే, పిట్టకథలు చెప్పే కాంగ్రెస్ నాయకులను నియోజకవర్గం నుంచి తరిమికొట్టవచ్చని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలోనే తెలంగాణ మనుగడ ఆధారపడి ఉంది కాబట్టి ప్రజలంగా కలిసికట్టుగా బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ వస్తే చీకటి రోజులు తప్పవని.. పక్కనే ఉన్న కర్ణాటకను పరిశీలిస్తే తెలుస్తుందన్నారు. కర్ణాటక ప్రజలు కాంగ్రెస్‌ను ఎందుకు గెలిపించుకున్నామని ఇప్పుడు బాధపడుతున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల్లో వచ్చే పార్టీలను, నాయకుల మాటలకు మోసపోవద్దని, వారి మాయాజాలాన్ని తిప్పికొట్టి ఇప్పటివరకు వారు చేసిన అభివృద్ధిని నిలదీయాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ బాల్‌సింగ్ పాల్గొన్నారు.

## తండాల దశ మార్చిన కేసీఆర్

బొంరాస్‌పేట : అభివృద్ధిలో పూర్తిగా వెనుకబడిన గిరిజన తండాల దశ దిశను సీఎం కేసీఆర్ పూర్తిగా మార్చివేశారని గనులు భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్‌రెడ్డి అన్నారు. ఆదివారం మహారాష్ట్రలోని పుణెలో కొడంగల్ నియోజకవర్గం నుంచి వలస వెళ్లిన కూలీలతో నిర్వహించిన బంజారా ఆత్మీయ సమ్మేళనంలో మంత్రి మాట్లాడారు. 500 జనాభా దాటిన తండాలను గ్రామ పంచాయతీలుగా ప్రకటించి గిరిజనులకు స్వయం పాలనలో అవకాశం కల్పించామని, తండా పంచాయతీలకు నేరుగా నిధులు మంజూరు చేసి అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. ప్రతి తండాకు బీటీ రోడ్డు నిర్మించామని తెలిపారు. కేసీఆర్ సీఎం అయిన తరువాత మిషన్ భగీరథ పథకం ద్వారా ఇంటింటికీ నల్లా కనెక్షన్ ఇచ్చి తండాల్లో మంచినీటి సమస్యను శాశ్వతంగా పరిష్కరించారని మహేందర్‌రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వస్తే ఆసరా పింఛన్లను రూ.4000లకు పెంచుతామని, రైతు బంధు పెట్టుబడి సహాయాన్ని రూ.16 వేలకు పెంచుతామని, పేద కుటుంబాలకు రూ.15 లక్షలతో కేసీఆర్ బీమా పథకాన్ని అమలు చేస్తామని, తెల్ల రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ చేస్తామని మంత్రి మహేందర్‌రెడ్డి అన్నారు. వచ్చే ఎన్నికల్లో కొడంగల్‌లో మరోసారి నరేందర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన కోరారు.

## ఆదరించండి.. మరింత అభివృద్ధి చేస్తా..

వచ్చే ఎన్నికల్లో కొడంగల్ నుంచి మరోసారి తనను గెలిపిస్తే తండాలను మరింత అభివృద్ధి చేస్తానని ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి అన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తరువాతనే తండాలను అభివృద్ధి చేశానని, తండాలకు బీటీ రోడ్లు, విద్యుత్ సౌకర్యం, గ్రామ పంచాయతీలకు సొంత భవనాల నిర్మాణం చేపట్టామని చెప్పారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా ఉన్న రేవంత్ రెడ్డి తండాలను ఏమాత్రం పట్టించుకోలేదని ఎమ్మెల్యే విమర్శించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సంఘం అధ్యక్షుడు శంకర్ పవార్, బొంరాస్‌పేట జడ్పీటీసీ దేశ్యానాయక్, పీఏసీఎస్ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కొడంగల్ తాలూకా సేవాలాల్ సంఘం అధ్యక్షుడు దేశ్యానాయక్, బొంరాస్‌పేట, దుద్యాల మండలాల బీఆర్ఎస్ అధ్యక్షులు కోట్ల యాదగిరి, చాంద్‌పాషా, పార్టీ నాయకులు సలీం, మహేందర్‌రెడ్డి, మధు యాదవ్, బాల్‌సింగ్, నెహ్రూనాయక్ పాల్గొన్నారు.



తలకొండపల్లి : బీఆర్ఎస్ పార్టీకి మద్దతు ప్రకటిస్తూ వైద్య ఆరోగ్య శాఖల మంత్రి హరీశ్‌రావును కలిసిన ఆరె కటిక సంఘం నాయకులు, రాష్ట్ర అధ్యక్షుడు సురేందర్‌జీ



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ భారతి హోలీకేరీ

# ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించాలి

- ప్రచార సరళి, ఎన్నికల వ్యయాన్ని నిశితంగా పరిశీలించాలి
- జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ

ఇబ్రహీంపట్నం, అక్టోబర్ 29 : త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికలను ఎంతో నిష్పక్షపాతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భారతి హోలీకేరీ అధికారులకు సూచించారు. అసెంబ్లీ ఎన్నికలను పురస్కరించుకొని స్టాటిక్ సర్వేలేన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, తదితర నిఘా అధికారులతో ఆదివారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ఆమె సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఆయా సంబంధిత అధికారులకు శిక్షణా తరగతులను నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఐదు రాష్ట్రాల్లో ఎన్నికలు జరుగుతున్నందున తెలంగాణపై ఎన్నికల కమిషన్ ప్రత్యేక దృష్టిని సారించిందన్నారు. దీనిని దృష్టిలో ఉంచుకొని నిఘా బృందాలు సమర్థవంతంగా, నిబద్ధతతో తమ విధులను నిర్వహించాలని ఆమె సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనలను తప్పకుండా పాటించాలన్నారు. అన్ని పార్టీలు, పార్టీల అభ్యర్థుల పట్ల నిబంధనలకు అనుకూలంగా సమదృష్టితో వ్యవహరించాలన్నారు. తమ పట్ల వివక్షతను ప్రదర్శించారనే ఫిర్యాదులు రాకుండా అధికారులు జాగ్రత్తగా విధులను నిర్వహించాలని ఆమె హితవు పలికారు. ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని ఆమె హెచ్చరించారు. నగదు, మద్యం, ఇతర వస్తువులు పంపిణీ చేస్తూ ఓటర్లను మభ్యపెడుతున్న వాళ్లపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె ఆదేశించారు.

ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. నిఘా బృందాల దృష్టిని మళ్లించేందుకు పలువురు చేసే తప్పుడు ఫిర్యాదుల విషయంలో తగిన జాగ్రత్తలో ఉండాలన్నారు. ఎన్నికల వ్యయం, ప్రచార సరళిపై నిఘా బృందాలు అనునిత్యం 24 గంటలు నిఘా ఉంచాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పూర్తి స్థాయిలో నిఘా బృందాలను ఏర్పాటు చేసినట్లు ఆమె పేర్కొన్నారు. స్టాటిక్ సర్వేలేన్స్, ఫ్లయింగ్ స్క్వాడ్, తదితర నిఘా అధికారులకు అత్యాధునిక, సాంకేతికతతో కూడిన పీ.టీ.జీ కెమెరాలను అందుబాటులో ఉంచనున్నట్లు తెలిపారు. ఈ కెమెరాలతో నిఘా బృందాల తీరును కలెక్టరేట్‌లో కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించనున్నట్లు ఆమె పేర్కొన్నారు. రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయంలోనూ లైవ్ ఫీడింగ్ పరిశీలన ఉంటుందన్నారు.

జిల్లా వ్యాప్తంగా చెక్‌పోస్టుల వద్ద పీ.టీ.జీ కెమెరాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. తనిఖీల సమయంలో సామాన్య ప్రజలు అవస్థలు పడకుండా చూడాలన్నారు. నగదును జప్తు చేసే విషయంలో తగిన రీతిలో పంచనామా చేసి తగిన ఆధారాలు చూపించిన వారికి నగదును తిరిగి చెల్లించే వెసులుబాటు ఉందని ప్రజలకు వివరించాలని ఆమె కోరారు.జిల్లా గ్రీవెన్ కమిటీ చైర్మన్, జడ్పీ సీఈవో దిలీప్ కుమార్ నేతృత్వంలో ఏర్పాటు చేసిన గ్రీవెన్ కమిటి గురించి ప్రజలకు వివరించాలన్నారు. ఆయా పార్టీల ఎన్నికల వ్యయాన్ని ఎన్నికల కమిషన్ జారీ చేసిన రేట్ కార్డును అనుసరించి లెక్కించాలని సూచించారు. ప్రశాంత వాతావరణంలో సజావుగా ఎన్నికలు జరిగేలా కృషి చేయాలన్నారు. దీనికోసం నిఘా బృందం క్రియాశీలక పాత్రను పోశించాలని ఆమె కోరారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ప్రతిమాసింగ్, నోడల్ అధికారులు వెంకట్‌రెడ్డి, ధాత్రీదేవి పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే శాంతిభద్రతల పరిరక్షణ

- సౌమ్యుడైన కాలె యాదయ్యను భారీ మెజార్టీతో గెలిపించాలి
- పార్టీ చేవెళ్ల అసెంబ్లీ సెగ్మెంట్ ఇన్‌చార్జి , రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కార్తీక్‌రెడ్డి, చిత్రంలో ఎమ్మెల్యే యాదయ్య

మొయినాబాద్, అక్టోబర్ 29 : శాంతిభద్రతల పరిరక్షణ సీఎం కేసీఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమని చేవెళ్ల అసెంబ్లీ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి, రాష్ట్ర నాయకుడు పట్లోళ్ల కార్తీక్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ యువజన విభాగం మండలాధ్యక్షుడు పూసల పరమేశ్ అధ్యక్షతన జరిగిన యువజన విభాగం కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశానికి కార్తీక్‌రెడ్డితోపాటు బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ ఏర్పాటైన తర్వాత రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్యలు తలెత్తకుండా సీఎం కేసీఆర్ పటిష్ట చర్యలు తీసుకున్నారన్నారు. దీంతో అన్ని వర్గాల ప్రజలు చాలా సంతోషంగా ఉన్నారని.. రానున్న ఎన్నికల్లోనూ మరోసారి బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి రావాలని.. సీఎం కేసీఆర్ హ్యాట్రిక్ సాధించాలని కోరుకుంటున్నారన్నారు. దురదృష్టవశాత్తు కాంగ్రెస్, బీజేపీలు అధికారంలోకి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. ప్రతిపక్షాల విష ప్రచారాన్ని ఎక్కడికక్కడ తిప్పికొట్టాలని ఆయన బీఆర్ఎస్ శ్రేణులకు సూచించారు. బీఆర్ఎస్ మ్యానిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని.. ఇంటింటికీ బీఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఏమి చేస్తుందో వివరించాలన్నారు. బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాలె యాదయ్య ఎంతో సౌమ్యుడని.. నిరంతరం ప్రజల సమస్యల పరిష్కా రానికి కృషి చేస్తారన్నారు. చిన్న కార్యకర్త ఫోన్ చేసినా స్పందిస్తారని.. ఆయన గెలుపు కోసం నెల రోజులపాటు కృషి చేస్తే.. ఆయన మనల్ని ఐదేండ్లపాటు కడుపులో పెట్టుకుని చూసుకుంటారని పేర్కొన్నారు.

## వారంటీ లేని పథకాలను నమ్మొద్దు

ఆరవై ఏండ్లపాటు పాలించిన కాంగ్రెస్ పార్టీ వారంటీ లేని ఆరు పథకాలతో ముందుకొస్తున్న దని వాటిని నమ్మి మోసపోవద్దని ప్రజలకు చేవెళ్ల బీఆర్ఎస్ అభ్యర్థి కాలె యాదయ్య సూచించారు. పాలమూరు-రంగారెడ్డి పనులు 90 శాతం పూర్తయ్యాయని మిగిలిన పనులను మూడోసారి అధికారంలోకి రాగానే పూర్తి చేసి ఉమ్మడి జిల్లావాసు లకు తాగు, సాగు నీటిని అందిస్తామన్నారు. కాళేశ్వరం ద్వారా గండిపేట, హిమాయత్‌సాగర్ జలాశయాలను నింపేందుకు ప్రభుత్వం ప్రణాళికను రూపొందిస్తున్నదని ఎమ్మెల్యే అన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ నక్షత్రం, జడ్పీటీసీ శ్రీకాంత్, మాజీ జడ్పీటీసీ అనంతరెడ్డి, బీఆర్ఎస్ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు స్వప్న, వైస్ ఎంపీపీ మమత, పార్టీ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు జయవంత్, సుధాకర్‌యాదవ్, బాల్‌రాజ్, ప్రధాన కార్యదర్శి నర్సింహగౌడ్, ఏఎంసీ వైస్ చైర్మన్ రవూఫ్, వైస్ చైర్మన్లు వెంకట్‌రెడ్డి, రాజు, సర్పంచ్‌లు మనోజ్‌కుమార్, శ్రీనివాస్, ఎంపీటీసీలు మల్లేశ్, అర్జున్, మాజీ సర్పంచ్ గీతావనజాక్షి, మాజీ వైస్ ఎంపీపీ రాజు, నాయకులు రవి యాదవ్, గణేశ్‌రెడ్డి, విష్ణువర్ధన్ గౌడ్, రాంరెడ్డి, అంజయ్యగౌడ్, రాజు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

WANTED

★ రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.
NT-320535

★ ఒక ప్రముఖ సర్వే సంస్థలో తెలంగాణ ఎలక్షన్ క్యాంపెయిన్ & సర్వే చేయుటకు రాజకీయ అవగాహన కలిగిన వెండార్స్ (500+టీం మెంబర్స్) కావలెను. సంప్ర: 7396856819, 7386886819.
NT-320424-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి : 80966 77665
తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962